


**రాజారావుకి రాణి అనే** ఎనిమిదేళ్ళ కూతురుంది. ఉద్యోగరీత్యా రాజారావు-రాణి పుట్టక ముందునుండే ఢిల్లీలో ఉంటున్నాడు. ఈ మధ్యనే రాజారావు విజయవాడలో ఉన్న వాళ్ళ బ్రాంచి ఆఫీసుకి ట్రాన్స్‌ఫర్ మీద వచ్చేశాడు కుటుంబ సమేతంగా. చాలాకాలం తరువాత "తెలుగుదేశం"లో ఉండబోతున్నందుకు చాలా ఆనందించాడు రాజారావు.

రాజారావుకి తన మాతృభాష తెలుగంటే చాలా అభిమానం. కానీ పుట్టినప్పటి నుండీ ఢిల్లీలోనే ఉండడం వలన, కాన్వెంట్ చదువు కావడంవలన రాణికి ఇంగ్లీషు, హిందీ మాత్రమే వచ్చు. తెలుగసలు రాదు.

సరే! రాణికి తెలుగు నేర్పడానికి ఓ తెలుగు టీచర్‌ను కుదుర్చుకున్నాడు రాజారావు. ఆ టీచర్–రాధ–రోజూ సాయంత్రం రాజారావు యింటికే వచ్చి తెలుగు నేర్పిస్తోంది రాణికి. రాణి తెలివయినది చాలా త్వరగా తెలుగు మాట్లాడడం, వ్రాయడం, చదవడం నేర్చుకుంది. కాని తెలుగు గ్రామర్ రాణికింకా కొరుకుడు పడలేదు.

ఒకరోజున టీచర్ రాధ రాణికి గ్రామర్ బోధిస్తోంది

ఒక వాక్యం చెప్తూ రాణి-"నిన్న రాత్రి నేను నాన్నగారి పక్కలో పడుకుంటాను" అంది.

"కాదమ్మా! నిన్నరాత్రి నేను నాన్నగారి పక్కలో పడుకున్నాను" సరిదిద్దింది వెంటనే తెలుగు టీచర్ రాధ.

రాణి ఒక్కనిమిషం రాధ ముఖంలోకి చూసింది అదోరకంగా. ఆ తరువాత అంది–

"ఓహో! అయితే నేను నిద్రపోయిన తరువాత అయి ఉంటుంది."———●